# మహిళా డిగ్రీ కళాశాలలో వెబినార్

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వెబినార్ నిర్వహించారు. శనివారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవ సందర్భంగా ప్రిన్సిపాల్ డా॥ జి. పద్మావతి అధ్యక్షతన నిర్వహించిన వెబినార్‌లో మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ విశ్వ విద్యాలయ ఆచార్యులు డా॥ జివి రత్నాకర్ విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ వైతాళికుడు కాళోజీ అనే అంశంపై మాట్లాడుతూ కాళోజీ జీవితం ఒక అనంత ప్రయాణమన్నారు. నిజాం వ్యతిరేక పోరాటంలో కాళోజీ సేవలు వెలకట్టలేనివన్నారు. ఆయన ఔన్నత్యాన్ని, వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తూ ఆకలి బాధలు ఒక చోట అన్నపు రాశులు మరోచోట అంటూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడిన యోధుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 16 (జనం సాక్షి)

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఓజోన్ పరిరక్షణ దినం సందర్భంగా సైన్స్ అధ్యాపకులు మరియు విద్యార్థులు ఓజోన్ పొర క్షీణతకు కారణాలు, దానివల్ల కలిగే నష్టాలు మరియు ఓజోన్ పొరను పరిరక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యలు మరియు అవలంబించాల్సిన విధానాలను చర్చించారు. ఈ సందర్భంగా కళాశాల బృందం ఓజోన్ పొర క్షీణించకుండా ఉండేందుకు తామందరం తమ జీవన విధానంలో తగిన చర్యలు చేపడతామని, అవసరమైన మార్పులను చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో భౌతిక, రసాయనిక, వృక్ష మరియు జంతు శాస్త్ర విభాగాల అధ్యాపకులు డా. ప్రవీణ్ కుమార్, రాకేష్ శ్రీరామ, పోట్ల కృష్ణవేణి మరియు జి. రామ్ కుమారస్వామి లు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు..

ఖమ్మం అర్బ,సెప్టెంబర్14(జనంసాక్షి)
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో నేడు ఓటర్ల అవగాహనా ఫోరమ్ ఆధ్వర్యంలో కళాశాల అంబాసదర్లు విద్యార్థులకు ఓటర్ల నమోదుపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. జి. పద్మావతి అధ్యక్షతన జరిగిన ఈ అవగాహనా కార్యక్రమంలో వివిఎఫ్ (ఓటర్ల అవగాహన ఫోరమ్) కన్వీనర్లు పి. కృష్ణవేణి, డా. మార్జియానా ఐక్యూఏసి రాకేష్ శ్రీరామ, ఇంకా డా. కే. పద్మారాణి, డా. పెండ్యాల రాజిరెడ్డి పాల్గొన్నారు.












# అంతరిక్ష ప్రయోగాలతోనే దేశాభివృద్ధి

**ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే:** అంతరిక్ష ప్రయోగాలతోనే దేశాభివృద్ధి జరుగుతుందని ఇస్రో శాస్త్రవేత్త వల్లూరి ఉమామహేశ్వరరావు అన్నారు. ఖమ్మం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అర్థశాస్త్ర, భౌతికశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మాట్లాడారు. చంద్రయాన్-3 ప్రాజెక్టులో పాల్గొనటం తన అదృష్టమన్నారు. ఉమామహేశ్వరరావును అధ్యాపకులు, విద్యార్థినులు సన్మానించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, కళాశాల అర్థశాస్త్ర విభాగాధిపతి కె.ఇందిర, భౌతికశాస్త్ర విభాగాధిపతి ప్రవీణ్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ రాకేశ్, అధ్యాపకులు విద్యాప్రవీణ, పద్మారాణి, నర్సింహారావు, రామారావు, చరిత, కవి, రమ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవం

**ఖమ్మం (ఫాస్ట్ న్యూస్)**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అన్ని సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఓజోన్ పరిరక్షణ దినం సందర్భంగా సైన్స్ అధ్యాపకులు,విద్యార్థులు ఓజోన్ పొర క్షీణతకు కారణాలు,దానివల్ల కలిగే నష్టాలు,ఓజోన్ పొరను పరిరక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యలు, అవలంబించాల్సిన విధానాలను చర్చించారు.

ఈ సందర్భంగా కళాశాల బృందం ఓజోన్ పొర క్షీణించ కుండా ఉండేందుకు తామందరం తమ జీవన విధానంలో తగిన చర్యలు చేపడతామని,అవసరమైన




మార్పులను చేసుకుం టామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సమావేశంలో భౌతిక,రసాయనిక,వృక్ష,జంతు శాస్త్ర విభాగాల అధ్యాపకులు డా. ప్రవీణ్ కుమార్,రాకేష్ శ్రీరామ, పోట్ల కృష్ణవేణి, జి.రామ్ కుమారస్వామి పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక ఫాస్ట్ న్యూస్ Fast News వాస్తవమైన వార్తలకు ఆధారం
Fast News Page 2 17 Sep 2023
https://epaper.fastnewstelugu.net/clip/4077

# ఫ్యాషన్ డిజైనింగ్ లో భారత ఆణిముత్యం

## దక్షిణ భారతదేశం నుంచి ఎన్నికైన ఒకే ఒక్క బంజారా ముద్దుబిడ్డ.



**ఫ్యాషన్ డిజైనింగ్ లో విదేశాలలో వారం రోజులు పాల్గొనడానికి అవకాశం దక్కించుకున్న కుమారి వర్షా నాయక్.**

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (సుదినం) పిల్లలు పుట్టినప్పుడు కాదు ఆ పిల్లలు పుట్టి పెరిగి పెద్దవారై పేరు ప్రఖ్యాతులు సంపాదించినప్పుడు ఆ తల్లిదండ్రులు కలిగే ఆనందం మాటల్లో వర్ణించలేనిది అలాంటిది ఫ్యాషన్ డిజైనింగ్ లో భారతదేశ నుండి ఎన్నికైన ఒకే ఒక్క బంజారాల ఆణిముత్యం వర్షా నాయక్.దేశవ్యాప్తంగా ఫ్యాషన్ డిజైనింగ్ కి ఎన్నికైన 13 మందిలో దక్షిణ భారతదేశ నుండి ఎన్నికైన ఒకే ఒక్క బంజారాల ఆణిముత్యం రఘు నాయక్ రుదావత్ కూతురు

ప్రముఖ సెలబ్రిటీ ఫ్యాషన్ డిజైనర్ కుమారి వర్షా నాయక్ రుదావత్.ఫ్రాన్స్ దేశంలో ఉన్న ప్యారిస్ లోని మిలాన్ లో ఈ నెల18న ప్రారంభమై 25వ తేది వరకు వారం రోజులపాటు జరగబోయే మిలాన్ ఫ్యాషన్ వీక్ తో ఈ కార్యక్రమం ముగుస్తుంది.ఈ కార్యక్రమంలో దేశ విదేశాల నుండి వచ్చే ఫ్యాషన్ డిజైనర్లు వారి వారి ప్రత్యేక వస్త్రధారణలను ప్రపంచానికి పరిచయం చేస్తారు.ఇంతటి అద్భుతమైన ఫ్యాషన్ డిజైనింగ్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు యావత్ బంజారా సమాజం తరఫున ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నా యి. వెస్టన్ కల్చర్ కు అలవాటు పడి రాను రాను ఎన్నో ప్రత్యేకతలు దాగి ఉన్న సొంత సంస్కృతి సాంప్రదాయ వస్త్ర ధారణను మరచిపోతున్నది నేటి సమాజం.ఎలాగైనా మన వస్త్రధారణ సంస్కృతి సంప్రదాయాన్ని కాపాడాలన్నది నా లక్ష్యం అంటున్నారు వర్షా నాయక్.మనం ఇతరుల వస్త్ర సంప్రదాయాలను అనుసరించడం కాదు - మన బంజారా సాంప్రదాయ వస్త్రధారణను ఇతరులు కూడా ధరించే విధంగా దాని గొప్పతనాన్ని మన దేశంలోనే కాకుండా ప్రపంచాని కి చాటి చెప్పేందుకు అరుదైన రంగాన్ని ఎంచుకుని ధైర్యంగా ముందుకు అడుగులు వేశారు కుమారి వర్షానాయక్.తెలంగాణ రాష్ట్రం మన పాలమూరు ముద్దుబిడ్డ అయిన కుమారి వర్షానాయక్ కు ఈ అవకాశం రావడం ఎంతో గర్వించదగినది. బంజారా సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకెళ్ళడానికి ఆమె పడుతున్న శ్రమను కృషిని ప్రతి ఒక్కరు కూడా అభినందించాల్సిన విషయము.రాబోయే కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇతర దేశాల్లో కూడా బంజారాల వస్త్రధారణ

సూర్య
www.suryaa.com
17 Sep 2023 - Page 19

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవ వేడుకలు



ఖమ్మం ,సూర్య (మేజర్ న్యూస్ )

నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఓజోన్ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్ని సైన్స్ విభాగాలు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఓజోన్ పరిరక్షణ దినం సందర్భంగా సైన్స్ అధ్యాపకులు , విద్యార్థులు ఓజోన్ పొర క్షీణతకు కార ణాలు, దానివల్ల కలిగే నష్టాలు ఓజోన్ పొరను పరిరక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యలు , అవలంబించాల్సిన విధానాలను చర్చించారు. ఈ సందర్భంగా కళా శాల బృందం ఓజోన్ పొర క్షీణించకుండా ఉండేందుకు తామందరం తమ జీవన విధానంలో తగిన చర్యలు చేపడతామని, అవసర మైన మార్పు లను చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో భౌతిక, రసాయ నిక, వృక్ష జంతు శాస్త్ర విభాగాల అధ్యాపకులు డా. ప్రవీణ్ కుమార్, రాకేష్ శ్రీరామ, పోట్ల కృష్ణవేణి జి. రామ్ కుమారస్వామి లు పాల్గొన్నారు



# పులిగుండాలలో సాహస యాత్ర

ఖమ్మం సారథినగర్, న్యూస్‌టుడే: పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లా పర్యాటక శాఖ పెనుబల్లి మండలం పులిగుండాల అటవీ ప్రాంతంలో విద్యార్థులకు సాహస యాత్రను బుధవారం ఏర్పాటు చేసింది. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు చెందిన 37 మంది విద్యార్థులు ప్రత్యేక బస్సులో పులిగుండాల అటవీ ప్రాంతానికి చేరుకున్నారు. విద్యార్థులు, పర్యాటక, అటవీశాఖల అధికారులు కర్రలు చేతబట్టి ట్రెక్కింగ్ చేశారు. ఓ గుట్టపైకి చేరి కాసేపు సేద తీరారు. పర్యాటక అధికారి సుమాన్‌చక్రవర్తి, అటవీశాఖ అధికారులు అరవింద్, రామారావు, కాళీ, లావణ్య, సరిత, మహిళా కళాశాల లెక్చరర్ కృష్ణవేణి పాల్గొన్నారు.



పులిగుండాల గుట్టలపై విద్యార్థుల బృందం